

2 లో..

## మరిన్ని అవార్డులు అందుకోవాలి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 4 నవంబర్ 2025 పేజీలు : 14


### సోమవారం పురస్కరించుకొని

# శివునికి అభిషేకాలు



నార్కట్ పల్లి, నవంబర్3( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవాలయ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో సోమవారం శివుడికి ప్రీతి ప్రధానమైన రోజు కాబట్టి శివునికి అభిషేకాలు,అర్చనలు, సప్త హారతులు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లంల శ్రీనివాస్ గౌడ్, ధర్మపత్ని మంగమ్మ, ధర్మకర్తలు జేరిపోతుల పద్మ, తులుసూరి సత్తమ్మ, ఒడ్డగోని నాగమణి, దూదిమెట్ల స్రవంతి, సుజాత, పుల్లెంల పద్మ, జేరిపోతుల భరత్ గౌడ్, సంతోష, పుల్లంల మురళి గౌడ్, పాల్గొన్నారు.



2

## పుట్టపాకలో ట్రైనీ ఐఏఎస్‌ల పర్యటన



2

## విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకు సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తి పరమైన శిక్షణ

### మెడ్ ఎక్స్- 2025

## ఎగ్జిబిషన్ ద్వారా వైద్యరంగ సేవలపై అవగాహన

8



### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే

# పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల...మిగతా 2లో





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



7 లో..

### సూర్యాపేటలో

## జబర్దస్త్ ఫేమ్ అనసూయ సందడి

# మరిన్ని అవార్డులు అందుకోవాలి

**రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్**

**కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్న భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు**

**ఘనంగా సన్మానించినరాచకొండ సిపి సుదీర్ బాబు**

**భువనగిరి,నవంబర్ 3(ప్రజాజ్యోతి)**

కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్,అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు నగరి ని రాచకొండ సిపి,జి,సుధీర్ బాబు,ఐపీ ఎస్ కమీషనర్ సిపి ఆఫీస్ నేరేడ్మెట్ లో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సిపి,మాట్లాడుతూ .పోలీసులు మరిన్ని,అవార్డు అందుకుని రాచకొండ కమిషనరేట్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాల,పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను,యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకు న్నారు.ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. 1.స్పెషల్ ఆపరేషన్స్, 2.ఇన్వెస్టిగేషన్,3. ఇంటలిజెన్స్, 4.ఫోరెన్సిక్ సైన్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి,మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (తేదీ:31.10.2025) సందర్భంగా ఈ 'కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్' అవార్డ్స్ ప్రకటించారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు,1.స్పెషల్ ఆపరేషన్ మెడల్, 2.యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్,3.అసాధారణ ఆసూచన,కుశలత పథక్, 4.యూనియన్ మినిస్టర్ అవార్డ్,ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా,ఫిబ్రవరి- 2024 లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయిం చినారు.ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్ధతతో డ్యూటి చేసిన ఐజి స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్,స్థాయి అధికారి వరకు మొత్తం,1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినది.ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత సైన్యం, భద్రతా,దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన 'ఆపరేషన్ మహాదేవ్' లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ ఐజి వి.కె.బిర్డీ, శ్రీనగర్ సీనియర్ ఎస్పీ జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు. మన తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు ఇన్స్పెక్టర్లు చంద్రబాబు నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ,ఉపేందర్ రావు జాల,ఇన్స్పెక్టర్,సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్,వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్ని కైనారు.

# పుట్టపాకలో ట్రైనీ ఐఏఎస్ ల పర్యటన

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఇద్దరు ఐఏఎస్ ట్రైన్ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ నాయక్, సిద్దాల కార్తీక లు సోమవారం పర్యటించారు. పుట్టపాక



గ్రామంలో వాటర్ షెడ్ ఆధ్వర్యంలో నిర్మించిన చెక్ డ్యాములు, పి ఎం కె ఎస్ వై స్కీమ్ లో చేనేత పనులను, బస్ షెల్టర్ ను పరిశీలించారు. వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. చేనేత అవార్డు గ్రహీత కూడా పవన్ ను కలిసి చేనేత పనులు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ఎంపీ ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకు సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తి పరమైన శిక్షణ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పది, ఇంటర్ చదువు తర్వాత విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకు గాను సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తి పరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ విద్యార్థులకు మండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకించి మహిళలకు ఉద్దేశించి బ్యూటిఫికేషన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులు కూడా ఇందులో ఉన్నాయని తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ సెట్విన్ ద్వారా కల్పించే వృత్తిపరమైన కోర్సుల శిక్షణ లో భాగంగా ఈనెల 4న నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రామ్ నగర్ అల్పసంఖ్యాక వర్గాల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభిస్తున్నట్టు ఆమె తెలిపారు. సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులకు నామమాత్రపు ఫీజు చెల్లించి వలసి ఉంటుందని, ఎవరైనా ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న అతి పేద విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని ఆమె వెల్లడించారు. సెట్విన్ ఇచ్చే శిక్షణ కోర్సులలో భాగంగా సుమారు( 26) రకాల కోర్సులు ఉన్నాయని, వాటిలో కంప్యూటర్ కోర్సులు, మహిళలకు ఉద్దేశించిన ప్రత్యేక కోర్సులు, ఎడ్యుకేషన్ కోర్సులు, టెక్నికల్ కోర్సులు ఉన్నాయని, ఇవన్నీ 3 నుండి 6 నెలల స్వల్పకాల వ్యవధి శిక్షణ కార్యక్రమాలు




ఉంటాయని, వీటిలో శిక్షణ పొందడం ద్వారా 10, ఇంటర్మీడియట్ వంటి విద్య పూర్తయిన వెంటనే ఏదైనా రంగంలో ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని, శిక్షణ పొందిన వారికి సెట్విన్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ శిక్షణా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ కె జి బి వి పాఠశాలల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, చండూరు, దేవరకొండ ఆర్డిఓలు శ్రీదేవి, రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటి



ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు.దీనివలన పిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి



సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తారని దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సోమవారం మొత్తం ఫిర్యాదులు (90) రాగా, జిల్లా అధికారులకు (41) రెవిన్యూ శాఖకు (49) వచ్చాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి. రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, నల్గొండ ఆర్డీవో .వై అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నిడమనూరు,నవంబర్03(ప్రజాజ్యోతి) :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా హుసుఫ్ గూడెంలోని 271,272 బూత్ లో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్న తీరు ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అన్నారు.పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఉచితంగా సన్న బియ్యం,200 యూనిట్లు ఉచిత విద్యుత్,రూ.500కే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత రవాణా కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని తెలిపారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో అయన వెంట నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కోండా శ్రీనివాస్ రెడ్డి,ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్,పోలే రవి,చెరక శ్రీను, మోసాల శ్రీను,మేరెడ్డి వెంకటరమణ,మహ్మద్ జానీ పాష,పొదిల కృష్ణ, శెట్టి విరేశం, మేరెడ్డి వెంకట్ రెడ్డి,సైదాచారీ,సిరసాల మల్లేష్,గిరి,మర్రి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి



నాంపల్లి,నవంబర్,03(ప్రజా జ్యోతి):

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం నాంపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, కేంద్రం పై ఒత్తిడి చేసి 9వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరంజీవి, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ కళ్యాణం

నాగార్జునసాగర్ నవంబర్ 3:(ప్రజా జ్యోతి)

కన్నుల పండుగగా లక్ష్మీ కళ్యాణం సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించారు,సోమవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా లక్ష్మీ కల్యాణాన్ని నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా ఆలయ అర్చకులు రామానుజా చార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి దేవాలయంలో తులసి పూజ నిర్వహించి లక్ష్మీ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వెంకటాచార్యులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.వీటితో పాటు కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక మాసం కార్తీక పౌర్ణమి బుధవారం సందర్భంగా సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని





నిర్వహిస్తున్నట్లుగా ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలు సహకరించాలని,అన్నారు అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మేళ్లచెరువు కట్టకు గండి





## మట్టి పోసి మరమ్మతులు చేసిన అధికారులు

## ఐదేళ్ల తర్వాత నిండిన మేళ్లచెరువు

## నీట మునిగిన పత్తి వరి పంటలు

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుట్టల మధ్యలో ఉన్న మేళ్లచెరువు ఐదేళ్ల తర్వాత మళ్లీ నీటితో కలకలాడుతున్నది. 2020 అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి అలుగు పోసింది. మళ్లీ 5 ఏళ్ల తర్వాత అక్టోబర్ నెలలోనే మేళ్లచెరువు నిండి అలుగు పోయడానికి సిద్ధంగా ఉంది. అదే సమయంలో కట్టకు ఒకవైపు గండిపడడంతో వర్షపు నీరు వెళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ గండి ద్వారా నీరు వెళితే చెరువు కట్టకే కాకుండా పంటలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడేది. ఈ విషయాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య వీడియోలు, ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో పెట్టి అధికారులకు చేరవేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఏఈ జానయ్య, రెవెన్యూ అధికారులు జుబేర్, వెంకన్న లకు సమాచారమిచ్చి వారిని వెంట తీసుకెళ్లి రైతులతో కలిసి పరిశీలించారు. అధికారులు వెంటనే జెసిబి యంత్రాన్ని పిలిపించి గండిపడిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చి మరమ్మత్తు చేయించారు. ఐదు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే ప్రస్తుతం పడిన గండికి కొంత దూరంలో కట్టకు గండి ఏర్పడింది. అప్పట్లో కట్టకు ప్రమాదం ఏర్పడడంతో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ జెసిబి యంత్రంతో కట్టను మరమ్మత్తు చేయించారు. విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నేతలు చెరువు కట్ట వద్దకు వెళ్లి మరమ్మత్తు పనులను పరిశీలించారు.

### మునిగిన వరి, పత్తి పంటలు

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఐదు సంవత్సరాల తర్వాత మేళ్లచెరువు నిండింది. అలుగు పోయడానికి సిద్ధంగా ఉన్నది. చెరువు నిండడంతో నీటిలో వరి, పత్తి పంటలు మునిగిపోయాయి. దీంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. ఇలా నీరు చేరిన అన్ని చెరువులలోనూ పంటలు నీటిలో మునిగిపోయాయి. చెరువులలోనే కాకుండా వర్షాలకు ఇప్పటికే పత్తి వరి పంటలు తీవ్రంగా నష్టపోయి అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన వరి, పత్తి పంటలు మొలకెత్తుతున్నాయి. వరి పంటను కోయడానికి వీలు లేకుండా అడ్డంగా పడిపోయాయి. పత్తి పంటలు చేనుపైనే మొలకెత్తి రైతులు నష్టపోయారు. వర్షాలలో పత్తిని తీయటానికి కూలీల కొరత సైతం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాక రైతులు నష్టాల పాలయ్యారు.

# కొండ మల్లేపల్లిలో ఉద్యాన రీసెర్చ్ సెంటర్ పునఃప్రారంభానికి కసరత్తు

జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించిన శివ గౌడ్

కొండ మల్లేపల్లి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

కొండ మల్లేపల్లి మండల పరిధిలో గల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ పునఃప్రారంభానికి చర్యలు వేగం అందుకున్నాయి. గతంలో స్థానిక ఎంపీటీసీ శివ గౌడ్, రైతు సంఘ నాయకులు ఈ సెంటర్ను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఐసీఏఆర్ (ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్) కింద తిరిగి ప్రారంభించాలని కేంద్ర మంత్రులను కలిసిన విషయం తెలిసిందే. ఇటీవల కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, సెంటర్ పునఃప్రారంభంపై జిల్లా కలెక్టర్ గారి ద్వారా నివేదిక అందించాలని సూచించింది. దీని నేపథ్యంలో మల్లేపల్లి మాజీ ఎంపీటీసీ శివ గౌడ్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. సెంటర్ తిరిగి ప్రారంభమైతే ప్రాంత రైతులకు పంటల పరిశోధన, కొత్త రకాల అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతుల ప్రోత్సాహం లభిస్తుందని వారు తెలిపారు. రైతులు కూడా ఈ చర్యను స్వాగతిస్తూ, ప్రభుత్వం త్వరితగతిన సెంటర్ పునఃప్రారంభం చేయాలని కోరుతున్నారు.



# జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి

నార్కట్ పల్లి, నవంబర్ 3 ( ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని శ్రీ



పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో 417 వా జయంతి మహోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం కార్తీక మాసం శుద్ధ ద్వాదశి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ఉద్భవించిన పవిత్ర దినం పురస్కరించుకొని స్వామివారి సన్నిధిలో దేవస్థాన వ్యవస్థాపకుడు పిడొంట సోము వారిఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుడు ఉత్తర పెళ్లి అనంత ఆచార్య లు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పురవీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కార్యనిర్వాకులు గడుగోజు సత్యనారాయణ చారి. గద్దం ప్రవీణ ధర్మపత్ని లావణ్య పాల్గొన్నారు.



# తుపానుతో దెబ్బతిన్న గుడితండా, హర్యతండా చుట్టూ ఉన్న గ్రామాల పంట పొలాలు

## నష్టం అంచనా వేసిన రెవిన్యూ అధికారులు

**కొండమల్లేపల్లి, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):**




కొండమల్లేపల్లి మండలంలోని గుడితండా, హర్యతండా గ్రామాలు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను కారణంగా తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. వరి, మక్క, పత్తి పంటలు నీట మునిగిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది తండావాసుల ఇళ్లు కూడా దెబ్బతిన్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో బాధిత రైతులు ఇటీవల ఆర్డీవో రమణారెడ్డిని కలిసి తమ పంట నష్టాలను పరిహరించాలని విన్నవించారు. రైతుల అభ్యర్థనపై ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ నరేందర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్. ఐ ఐశ్వర్యావరెడ్డి, జీ.పీ.వో హమీద్ బృందం సంబంధిత తండాలను సందర్శించింది. సుమారు 30 మంది రైతులకు చెందిన 70 ఎకరాల పంట పొలాలను అధికారులు పరిశీలించారు. పంట నష్టాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి పై అధికారులకు పంపనున్నట్లు ఆరై ఐశ్వర్యావరెడ్డి తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మత్స్యసంఘం చైర్మన్ సక్రాం నాయక్, రైతులు అమర్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, శ్రీను, నగేష్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆస్తి రెండెకరాలు మోసం చేసి కాజేసిన తనయుడు

### రైతుబంధు కోసం అని చెప్పి రెండు ఎకరాలు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న కుమారుడు

### లబోదిగోమని బోరుమని విలపిస్తున్న తండ్రి వెంకట్రామయ్య



**కోదాడ టౌన్,నవంబర్ 03 (ప్రజా జ్యోతి):**

తండ్రి ఆస్తి రెండెకరాలు రైతుబంధు కోసమని తాసిల్దార్ కార్యాలయానికి తీసుకొని వెళ్లి రెండు ఎకరాలు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటన అనంతగిరి మండలం లకారం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మాకు మాయమాటలు చెప్పి మా చదువు రాని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మా చిన్న కుమారుడు మా భూమిని తన పేరు పైకి గిఫ్ట్ రిజిస్టర్ చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అనంతగిరి మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాడిస వెంకట్రామయ్య ఆరోపించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నాకు ఇద్దరు కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని, ఇద్దరు కుమారులకు సమానంగా పంచినట్లుగా తెలిపారు. మిగిలిన 2.1150 కుంటల భూమి నా పేరు పై ,నా భార్య పేరు పై ఉన్నదని అదే మాకు జీవన ఆధారమని తెలిపారు. నా అమాయకత్వాన్ని చదువులేని తనాన్ని ఆసరాగా తీసుకొని నా చిన్న కుమారుడు మోసం చేసి రైతుబంధు డబ్బులు గురించి అని ఎమ్మార్వో కార్యాలయంకు నన్ను నా భార్యను తీసుకువెళ్లి కాగితాలపై సంతకాలు పెట్టించి దొంగతనంగా తన పేరు మీద నా భూమిని తన పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన ఒరిజినల్ పాస్ పుస్తకాలు లేకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారో అర్థం కావటం లేదన్నారు. తమ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రిజిస్ట్రేషన్ అయిందని తెలిసినా భార్య మనోవేదనకు గురై గుండె నొప్పితో మరణించినట్లుగా తెలిపారు. ఎందుకిలా చేసావని మా చిన్న కుమారుడిని ప్రశ్నించిన ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దౌర్జన్యంగా మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. దయచేసి అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ ఆయన వేడుకున్నారు. ఇదే విషయమై సంబంధిత అధికారులను వివరణ అడగగా ప్రభుత్వ నిబంధన ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశామని వారు అభ్యంతరం తెలిపిన వెంటనే హోల్డ్ లో పెట్టామని తెలిపారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ కు టీకాలు తప్పనిసరి.జిల్లా సహాయ సంచాలకులు

**నాగారం నవంబర్ 3 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉచిత పశు వైద్య శిబిరంలో గేదెలు ఆవులకు 3నెలలు పైబడిన పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని చూడి పశువులకు పాలిచ్చే పశు వులకు కూడా గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరుగుతుందని టీకాలు వేయడం వల్ల పాడి పశువుల్లో పాలు తగ్గే అవకాశం లేదని సూచించడం జరిగింది. రైతులు ప్రభుత్వం అందించే ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీ కి చెందిన ఓ ఏ సి ఎస్ ఏ టి 1 ఎస్ ఏ టి 2 ఏ ఎస్ ఐ ఏ వైరస్ స్ట్రెన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుంది అని అన్నారు.ముఖ్యంగా గాలికుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు ద్వారా మరియు గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు మరియు గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం ,పశువు మేత మేయకపోవడం ,పశువు నోటి నుండి చొంగ



కారడం మరియు పశువు బరువు తగ్గడం ,పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం, పశు వులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశు వులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుంది. పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ఎఫ్ ఎం డి వ్యాక్సిన్ ను ప్రతి 3 నెలల వయసు దాటిన తెల్ల మెట మరియు నల్ల పశు వులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ బత్తుల రవి రైతులు వంగూరి అవిలయ్య ఉప్పుల సంజీవ చీమల వెంకన్న పోతిగంటి వెంకటయ్య కన్నబోయిన సంపత్ పశువైద్య సిబ్బంది జేవివో నాగరాజు ఎల్ ఎస్ ఏ మురళి గోపాలమిత్ర నల్లమాద లింగమల్లు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ జన్మదిన వేడుకలు

## బిజెపి పార్టీ నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు



**కోదాడ టౌన్ ,నవంబర్ 03 (ప్రజా జ్యోతి):**

కోదాడలో బిజెపి రాష్ట్ర నాయకులు మల్లె బోయిన అంజి యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం తమ నివాసంలో తన సోదరుడు బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు పార్టీ నాయకులు స్థానిక మిత్రులు, యువకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు మాట్లాడుతూ. రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, కటుకోజు నాగేంద్రచారి, వంగాల పిచ్చయ్య, నల్లా నాగేశ్వరరావు, గజ్జి రామమూర్తి, సుంకర లింగారెడ్డి, మారుతి కొండయ్య, భాగ్యరాజ్, సాయి, వెంకట్, రమేష్ తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు బేషరతుగా విడుదల చేయాలి

### తరగతి గదులను బహిష్కరించిన నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం

### ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేసేదాకా కళాశాల ల నిరవధిక బంద్

**భువనగిరి,నవంబర్ 3**

(ప్రజాజ్యోతి)గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల,చేయని కారణాన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల డిగ్రీ అండ్ పీజీ కళాశాలు సోమవారం 3వ తేదీ నుండి నిరవధిక బంధ్ పాటిస్తు న్నాయి.ఈ సందర్భంగా టిపిడిఎంఏ,ఆధ్వర్యంలో నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో తరగతి గదులను బహిష్కరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ప్రభుత్వం విడుదల చేయకపో వడం,తో ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ల అసోసి యేషన్ పిలుపు మేర కు ఎంజీ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరిలో గల జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలను బహిష్కరించడం జరిగిందని అన్నారు.సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల





చేయకపోవడం పై కళాశాల అద్దెలు చెల్లించలేక ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేక,తమ కళాశాల పరిస్థితులు,ఆగమ్యగోచరంగా తయారయ్యాయని కళాశాల లో తెచ్చిన అప్పులు తీర్చ డానికి మా కుటుంబ సభ్యుల బంగారాన్ని,సైతం కొదవ పెట్టడం జరిగిందని,ఇంతటి దారుణ పరిస్థితి కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఆవేదన వ్యక్తం చేసారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కళాశాల యధావిధిగా బందు కొన సాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే కళాశాల,విద్యార్థులు మాట్లాడుతూ తమను కళాశాలలోకి యాజమాన్యాలు రాణించడం లేదని మా విద్యార్థుల పరిస్థితి ప్రశ్న మారిందని,ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నామని.దయచేసి కాంగ్రెస్ ప్రభుత్వం మా విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేయవద్దని వెంటనే ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రోడ్డుమీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

**పశు వైద్యాధికారి డాక్టర్ రవి ప్రసాద్**

**తుంగతుర్తి, నవంబర్ 3,(ప్రజా జ్యోతి):**




పశుపోషకులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తమ పశువులకు వేయించాలని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నేటి నుండి 6వ తారీకు వరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

# నిర్లక్ష్యం ఖరీదు... నిండు పసి ప్రాణం

### కామెర్ల తో చిన్నారి విద్యార్థి మృతి

### ప్రైవేట్ స్కూల్ లో విస్తృతంగా ప్రబలిన కామెర్లు, కొంత మందికి మాత్రమే పరీక్షలు

### ఆరంజ్ స్కూల్ చిన్నారి సుజిత్ రెడ్డి మృతి – పాఠశాల నీటి కలుషితమే కారణమా?

### విద్య, వైద్యశాఖల తీవ్ర నిర్లక్ష్యం

**మేళ్లచెరువు, చింతలపాలెం నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ వ్యవస్థల నిర్లక్ష్యం ఒక నిండు పసి ప్రాణమైతే, చిట్టి మాటలతో అందరినీ అలరించిన ఆరు ఏళ్ల చిన్నారి మృతితో ఆ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలింది. మేళ్లచెరువు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థి కామెర్ల వ్యాధితో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని, ఆందోళనను రేకెత్తించింది. స్థానికులు, బంధువుల తెలిపిన వివరాల ప్రకారం గత సెప్టెంబర్ నెలలో మేళ్లచెరువులోని ఆరంజ్ ప్రైవేట్ స్కూల్ లోని డ్రికింగ్ వాటర్ ద్వారా వంద మందికి పైగా స్టూడెంట్లకు కామెర్ల వ్యాధి సోకింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బృందం పాఠశాలను సందర్శించి, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి కొంతమంది విద్యార్థుల నుండి శాంపిల్స్ సేకరించింది. ఈ క్రమంలో సుజిత్ రెడ్డికి వారం రోజుల క్రితం వాంతులు, జ్వరం రావడంతో మెడిసిన్ ద్వారా తగ్గింది. తిరిగి ఆదివారం వాంతులు అయి, ఆ వెంటనే ఫిట్స్ రావడంతో స్థానిక ఆర్ ఎంపి వద్దకు తీసుకెళ్లారు. సీరియస్ గా ఉందని, ఖమ్మం తీసుకెళ్లాలని ఆర్ ఎంపి సూచించాడు. అక్కడకు వెళ్లి



ట్రీట్మెంట్ జరుగుతుండగానే బాలుడు మృతి చెందాడు. లివర్, కిడ్నీలు తీవ్రంగా డ్యామేజ్ అయ్యాయని డాక్టర్లు చెప్పినట్లు బంధువులు వెల్లడించారు. ఈ ఘటన పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలోనే నీటి కలుషితమే వ్యాధి వ్యాప్తికి కారణమై ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికీ అదే పాఠశాలలో కొంతమంది విద్యార్థులు కామెర్ల లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. జిల్లా వైద్య శాఖ, విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించి స్కూల్లో సుమారు 700 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ కేవలం కొంత మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించారని వాపోయారు. స్థానికులు కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. వ్యాధి వ్యాప్తి మూలాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# మండల ప్రత్యేక అధికారులు మండలాలలో పర్యటించాలి

### మండల ప్రత్యేక అధికారులు మండలాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలి

### రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మండల ప్రత్యేక అధికారులు మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలని జిల్లా



కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలో అక్కడక్కడ ఆడపిల్లల విషయంలో జరుగుతున్న సంఘటనలు, బాల్యవివాహాల ను దృష్టిలో ఉంచుకొని ఇకపై అలాంటివి జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను మండలాలలో పాఠశాలలు, విద్యాసంస్థలు సందర్శించినప్పుడు వారికి అవగాహన కల్పించాలని, ఎవరైనా ఆడపిల్లల పట్ల అత్యాచారాలకు పాల్పడినట్లయితే కఠినంగా శిక్షించబడతారన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను సైతం మండలాధికారులు పర్యవేక్షించాలని అన్నారు నిర్మాణ పనులపై దృష్టి సారించి త్వరత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓవై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు హాజరయ్యారు.



# జనావాసాల మధ్య వైన్స్ షాపులను పెట్టకుండా చర్యలు తీలుకోవాలి

## కలెక్టర్ కివినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు



**బీబీనగర్ నవంబర్ 3(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల కేంద్రంలో జన వాసాల మధ్య కొత్తగా ఏర్పాటు,చేస్తున్న వైన్స్ షాపులను ఎంప్లాయిస్ కాలనీ నుంచి తరలించాలని కాలనీ వాసులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతము ఇదే వీధిలో 2 వైన్స్ షాపులు దగ్గర దగ్గరగా నడుపుతున్నారని,వాటి వల్ల మా కాలనీ వాసులందరము ముఖ్యంగా పిల్లలు,మహిళలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని అన్నారు. మరో,వైన్స్ షాపు ఏర్పాటు చేయడం వల్ల కాలనీలోని కుటుంబాలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇండ్ల మధ్యలో కాకుండా,దూరంగా ఏర్పాటు చేసుకోవాలని,ఈ విషయాన్ని దయచేసి పరిశిలించిమా కాలనీలో ఏర్పాటు చేయ బోయే వైన్స్ షాపును తరలించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల కాలనీ వాసులతో ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ధరవత్ కృష్ణ,యశోద,ఇందిర,ఎండీ రషీద్,పద్మ రాముతదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

### పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని





### డిమాండ్

### తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్ద కాపర్తి గ్రామ పరిధిలోని కావేరి కాటన్ మిల్లు ముందు సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి లో సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు పత్తి రైతులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు చేసే పత్తి తేమ శాతం ఎక్కువ గా ఉన్నదనే సాకు తో ట్రాక్టర్లు నిలిపివేయడం సరైనది కాదని అన్నారు. తుఫాన్ వర్షాలకు దెబ్బతిన్న పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి 20 శాతం ఉన్నా కొనుగోలు చేస్తామని చెప్పిన మాట నిజమైతే అమలు చేయాలని కోరారు. మిల్లు యాజమాన్యం, అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, లోడే రాములు, యల్. శ్రీను, పొలిమేర శేఖర్, గట్టయ్య, కట్ట సైదులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా జీవిత చరిత్ర సంపూర్ణ నాటక ప్రదర్శన







**చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

షిరిడీ సాయి సేవాశ్రమం ఆధ్వర్యంలో చిట్యాల లోని బిఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి పూజ్య గురూజీ అమ్ముల సాంబాశివరావు గారి ఆధ్వర్యంలో సాయిబాబా జీవిత చరిత్ర సంపూర్ణ నాటక ప్రదర్శన జరిగినది. ప్రదర్శనలో సాయిబాబా చిన్నతనం నుండి శరీరాన్ని విడిచి పెట్టేంత వరకు జరిగిన పలు ముఖ్యమైన సంఘటనలు నాటక ప్రదర్శన లో కాకినాడ కళాకారుల బృందం భక్తులకు కళ్లకు కట్టినట్లుగా నాటకం వేసి చూపించారు. బిక్షాటన చేయడం, భక్తులు అనారోగ్య సమస్యలతో తన వద్దకు వచ్చిన వారికి వాటిని తొలగించడం, ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రవచించడం, అందరూ దేవుళ్ళు ఒకరేనని ప్రతి ఒక్కరూ భగవంతుని సేవలో తరించాలని సూచించేవారని తెలిపారు. ప్రదర్శన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి గురు కేవీబీ స్వామి, సాయి పురోహిత్ వి. రమణ మూర్తి, సాయి సేవక్ లు శకుంతలభోజరాజు, వాణి, హైమ, నర్మద, లక్ష్మి, దుర్గ, అనురాగ్, డాక్టర్ గాంధీ, సేవకులు రేగొండ వేణుమాధవ్, ఇమ్మడి వెంకన్న, కుర్రె రవి, గంధం భాస్కర్, నాగేశ్వర్ రావు దీప, శ్రావణి, రవి తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా స్వామివారి కల్యాణం

**వలిగొండ నవంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భముగా బుధవారం యాగ్నికులు సముద్రాల వెంకటరమణా చేతులు ఆధ్వర్యంలో బ్యాండు మేళాలతో మాడవీధులలో స్వామివారిని ఊరేగింపుగా తోడ్కొనివచి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి తిరు కల్యాణం కమనీయంగా రమణీయంగా భక్తుల కన్నులపండువగా కొనసాగించారు.ఈ కల్యాణానికి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.అనంతరం చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండురుకు చెందిన నర్సిరెడ్డి, జైపాల్ రెడ్డి దంపతుల సౌజన్యంతో భక్తులకు అన్నదానం చేశారు. హైదరాబాద్ లోని ద్రోణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ అకాడమీ వారు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కల్యాణానికి ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని కల్యాణం తిలకించారు.ఘాట్ రోడ్డుకు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రేలింగు ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక తహశీల్దార్ దశరథ, వాకిటి అనంతరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, బోల శ్రీనివాస్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్యా, ధర్మకర్తల,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేటలో జబర్దస్త్ ఫేమ్ అనసూయ సందడి

### వినియోగదారుల మన్ననలు పొందాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి



నవంబర్ 03(ప్రజాజ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన,నమ్మకమైన వస్తు సేవలను అందించి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మణిముఖుర జ్యువెలర్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.గత 13 సంవత్సరాలుగా సాయి సంతోషి జ్యువెలర్స్ ద్వారా వినియోగదారుల మన్ననలు పొంది నూతనంగా ప్రారంభించిన మణిముఖుర జ్యువెలర్స్ తో తమ వ్యాపార అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు.అనంతరం సినీనటి,జబర్దస్త్ ఫేమ్ అనసూయ జ్యోతి ప్రజ్వలన చేశారు.పట్టణ ప్రజలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.షాప్‌లోని నగలను పరిశీలించిన అనంతరం అనసూయ మాట్లాడుతూ నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వారి మనసులను గెలుచుకోవాలని అన్నారు.నమ్మకంతోనే వ్యాపారాలు ముందుకు సాగుతాయని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో జ్యువెలర్స్ షాప్‌ను ఏర్పాటు చేసిన తెడ్ల కిషోర్,ఉమా మహేశ్వరి,సాయి కిరణ్, చాందిని,సుహాస్, సంతోషి లను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతమళ్ళ రమేష్,చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న, జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్,ప్రధాన కార్యదర్శి సింహాద్రి యాదవ్,కోశాధికారి బుర్లే మధు,ముప్పారపు బాబురావు,ముప్పారపు నాగేశ్వర రావు,రాచర్ల కమలాకర్,చల్లా లక్ష్మికాంత్,చల్లా లక్ష్మిప్రసాద్,గుండా శ్రీధర్,బ్రహ్మదేవర సోమయ్య, కక్కిరేణి ప్రసాద్,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన.



నాగారం నవంబర్ 2 ప్రజా జ్యోతి.

రోడ్డు ప్రమాదాల నివారణ పై సిఐ నాగేశ్వరరావు సోమవారం నాగారం పోలీస్ స్టేషన్లో మండల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయాలలో హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవాలి అని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. వాహనదారులు రోడ్డు రవాణా భద్రత నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళకు గాయాలు

వలిగొండ నవంబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)



మండలంలోని అరుర్ మధిర గంగాపురం కు చెందిన దేశపాక అండాలు తన వ్యవసాయ బావివద్ద విద్యుత్ మోటార్ ఆఫ్ చేస్తుండగా ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్ తగిలి గాయాలై అస్వస్థతకు గురయ్యారు.అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వెళ్ళి వైద్యం నిమిత్తం ఆమెను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు.

## చింతపల్లి నూతన ఎమ్మార్వోగా: విజయలక్ష్మి

చింతపల్లి నవంబర్ 03(ప్రజాజ్యోతి)



చింతపల్లి మండల నూతన ఎమ్మార్వోగా పండల విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.జిహెచ్ఎంసిలో ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తు బదిలీపై వచ్చి చింతపల్లి ఎమ్మార్వోగా బాధ్యతలు చేప్పటారు.ఈ సందర్భంగా ఉప తహశీల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సునీత,కార్యాలయం ఉద్యోగులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా తనవంతు సహకారం అందిస్తానని విజయలక్ష్మి తెలిపారు.

## పిల్లలమర్రి శివాలయాలకు బారులు తీరిన భక్తజనం

సూర్యాపేట రూరల్,నవంబర్ 03 (ప్రజాజ్యోతి):కార్తీక సోమవారం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ ఎరకేశ్వర,శ్రీనామేశ్వర స్వామి శివాలయాలకి భక్తులు బారులు తీరారు.పంచామృతాలతో రుద్రభిషేకం చేసి రుద్రాక్షాలతో కన్నులపండువగా అలంకరణ చేశారు.మహిళా భక్తులు దేవాలయాల ప్రాంగణంలో,ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించారు.శివ,అయ్యప్ప,ఆంజనేయ స్వామి దీక్షా స్వాములు భజనలు చేస్తూ కీర్తనలతో పరవశం పొందారు.



## ప్రతి రైతు ఎరువులు విక్రయించడానికి సహకార సంఘం నందు గుర్తింపు కార్డు పొందాలి

మఠంపల్లి నవంబర్ 3 (ప్రజాజ్యోతి)



మఠంపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు సోమవారం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు జవ్వాజి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోని రైతులందరికీ సంఘము ద్వారా ఎరువులు,యూరియా పంపిణీ చేయుటకు సంఘం నందు ఎరువుల పంపిణీ కార్డులను అందజేయుట కొరకు కార్యవర్గం తీర్మానించడం జరిగిందని, ఈ ఎరువుల పంపిణీ కార్డులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మండలంలోని పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు సంఘం నందు ఎరువుల పంపిణీ కార్డులను సోమవారం నుంచి సహకార సంఘం అధికారులు రైతులకు అందజేస్తున్నారని తెలిపారు.

## పశుపోషకులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి-పశు వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

నిడమనూరు ,నవంబర్ 3,(ప్రజాజ్యోతి):పశుపోషకులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తమ పశు వులకు వేయించాలని తుమ్మడం పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సుధాకర్ నాయక్ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు నిడమనూరు మండలంలోని పశువైద్యశాలలో పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువులన్నింటికీ అనగా 3 నెలలు వయసు దాటిన గేదె దూడలు ,ఆవు దూడలు, పాలిచ్చే , చూడి పశువులన్నింటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతు సోదరులందరికి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గాలికుంటు వ్యాధి అనేది సూక్ష్మాతి సూక్ష్మమైన వైరస్ వలన వస్తుందన్నారు.ఈ వ్యాధి వచ్చిన పశువులు అధిక జ్వరంతో బాధపడుతూ,నోటిలో , కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి పశువులు మేత మేయక, నడవలేక ఇబ్బంది పడి పాల దిగుబడి తగ్గిపోయి.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం .. ఎస్ఈ ఫ్రాంక్లిన్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03(ప్రజాజ్యోతి):విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎస్ఈ ఫ్రాంక్లిన్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా వినియోగదారుల నుండి విద్యుత్ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు.ప్రతి నెల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేట జిల్లా ఎస్ఈ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్న దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.వినియోగదారులు సిఎస్సి సెంటర్ లలో ఎప్పుడైనా కంప్లైంట్ ఇవ్వవచ్చని తెలిపారు.విద్యుత్ శాఖ వినియోగదారుల కోసం అనునిత్యం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మెరుగైన సేవలను పొందాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఆన్ లైన్ ద్వారా కూడా విద్యుత్ మీటరుకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. విద్యుత్ పౌర పత్రంలో తెలిపిన విధంగా పనులు చేయకపోతే వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రతి వారంలో మూడు రోజుల పాటు ప్రజా బాట కార్యక్రమం ద్వారా గుర్తించిన టెక్నికల్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ శాఖ పరంగా వినియోగదారులకు ఉన్నటువంటి హక్కులను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డీఈలు శ్రీనివాస్, జ్యోతి కుమార్,ఎస్ఏఓ లక్ష్మయ్య, ఏఏఓ లింగయ్య, ఏడిఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ కేర్ నూతన హాస్పిటల్ ప్రారంభించిన ఎస్ఐ పి.బాబు, మండల అధ్యక్షుడు మంజు నాయక్



**మఠంపల్లి నవంబర్ 03(ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ను సోమవారం మఠంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజీ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య,స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాలోతు సక్రు నాయక్,పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ తో కలిసి హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ యాజమాన్యం,వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.మఠంపల్లి మండలంలో ఇంతా మెరుగైన సదుపాయాలతో అనుభవం ఉన్న డాక్టర్ షేక్.మైనుద్దీన్, షేక్.మస్తాని ఆధ్వర్యంలో సామాన్య ప్రజలకు అందుబాటులో లైఫ్ కేర్ హాస్పిటల్ ఏర్పాటు చేసినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం చైర్మన్ మాలోతు సైదా నాయక్,మాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు,డాక్టర్లు,ఆర్ఎంపీ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ

## సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్,మీలా వాసుదేవ్ సౌజన్యంతో పట్టణానికి సమీపంలోని గాంధీ నగర్ లో గల దివంగత నేత మీలా సత్యనారాయణ తోటలో సోమవారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఆర్యవైశ్య ప్రముఖులు,వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, సంఘ నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజనం చేశారు.అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు.సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన కార్యక్రమాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వన సమారాధనతో మన సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కలగడంతో పాటు బంధం, స్నేహం బలపడతాయని అన్నారు.వన సమారాధన కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వారందరిని అభినందించారు. ఈ వేడుకలలో వందలాదిమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.చిన్నారులకు,పెద్దలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహాదేవ్, మీలా వాసుదేవ్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, తోట శ్యాంప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యక్రమ ఆర్గనైజర్లు కలకోట లక్ష్మయ్య,పబ్బతి వేణుమాధవ్, కక్కిరేణి చంద్రశేఖర్, ఈగ దయాకర్,చల్లా లక్ష్మయ్య,శ్రీరంగం రాము, దేవరశెట్టి సత్యనారాయణ,గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య ,పోలా రాధాకృష్ణ,బెలిదే శ్రీనివాస్ , ఈగ దయాకర్, మిట్టపల్లి రమేష్,మంచాల శ్రీనివాస్,మనసాని నాగేశ్వర రావు,నూక రవి శంకర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి రామయ్య,చింత వెంకన్న ,గుడుగుంట్ల విద్యాసాగర్ ,బ్రాహ్మపల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ ద్వారా వైద్యరంగ సేవలపై అవగాహన .. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 03(ప్రజాజ్యోతి):మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం రెండు రోజులపాటు నిర్వహించే మెడ్ ఎక్స్- 2025 పేరిట నిర్వహించే ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.విద్యార్థులచే చేసిన స్టాల్స్ వీక్షించారు.ఈ స్టాల్స్ లలో సిపిఆర్ , శరీర భాగాల పని విధానం,దోమల ద్వారా వ్యాపించే రోగాల వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యక్ష వర్క్ షాప్ లు, క్లినికల్ ప్రదర్శనలు,వైద్య నిపుణలతో సంభాషణ,అత్యాధునిక ల్యాబ్ లు, మ్యూజియం సందర్శన, వైద్య విద్యార్థి జీవితంపై సీనియర్ వైద్యులు, ప్రొపెసర్లు లాంటి నిపుణుల ప్రసంగం, కెరియర్ గైడెన్స్ కు చెందిన నీట్ కు ఎలా సన్నదం అవ్వాలి, వైద్య విద్య, కెరియర్ అవకాశాలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.ఈ ఎగ్జిబిషన్ లో 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు హాజరై పాల్గొని వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు.మొదటి రోజు మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని 1700 మంది సందర్శించినట్లు తెలిపారు. రెండవరోజు నేటి ఉదయం 9.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.యువత తరలిరావాలని కళాశాల ప్రిన్సిపాల్ జయలత అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయలత, హాస్పటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, జీమియా, హెచ్ఓడిలు బాబురావు, కృష్ణయ్య, గురు రాజ్, శ్రీకాంత్, తరుణీ, గీత, ఈశ్వరమ్మ, రాధిక, యస్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధల్ని పాటించాలి.. సిఐ రామకృష్ణారెడ్డి

**మునగాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి):%-**

%రోడ్డు భద్రత చర్యల్ని మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు, జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డుపై ప్రయాణం చేసే ప్రతి ఒక్క వాహనదారుడు మరియు ప్రయాణికుడు విధిగా పోలీస్ శాఖ సూచించిన ట్రాఫిక్ నియమ నిబంధనలను మరియు రోడ్డు భద్రత చర్యల్ని పాటించాలని తద్వారా



తమతో పాటు తోటి ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా తమ ఇంటికి చేరుతారని ఆయన అన్నారు, మండల పరిధిలోని జాతీయ రహదారిపై ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో వాహనదారుల అతివేగం మరియు నిర్లక్ష్యం మూలాన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగి ప్రమాద బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన తెలిపారు,


# సంబురంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### ఇండ్లు లేని నిరుపేదందరికి ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్, నవంబర్ 3 ( ప్రజా జ్యోతి ) :**

ఇండ్లులేని నిరుపేదలందరికీ ఇండ్లు కట్టి ఇవ్వడం కోసమే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు





చేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో నూతనంగా నిర్మించిన నామని జయమ్మ ఇందిరమ్మ ఇల్లును చౌటుప్పల్ తహసిల్దార్ వీరబాయితో కలిసి సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. అనంతరం నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,తహసిల్దార్ వీరబాయి తో పాటు పలువురు అతిథులను ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు జయమ్మ శాలువాతో ఘనంగా సత్కరించారు.



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసిన జయమ్మ కుటుంబ సభ్యులకు మార్కెట్ కమిటీ చైర్మన్,తహసిల్దార్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వీరబాయి మాట్లాడుతూ లబ్ధిదారులందరూ వేగవంతంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకుని నూతన గృహ ప్రవేశాలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, కోయ్యలగూడెం పంచాయతీ కార్యదర్శి మారం జలంధర్ రెడ్డి, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ దేవేందర్, ఎర్రగుంట వెంకటేశం, మాచర్ల సంతోష్ కుమార్, గుర్రం సత్తిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, గుర్రం రాఘవేంద్ర, ఏలే మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి

**మునగాల అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):%-**



అకాల వర్షాలతో వరి పంటలు కోల్పోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తీరా పంటలు కోతకు వచ్చే సమయంలో వర్షం పాలు కావటం బాధాకరమన్నారు. వేల రూపాయలు పెట్టు బడులు పెట్టిన రైతాంగం అప్పుల పాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తిరిగి ఆదివారం రాత్రి భారీ వర్షం కురవటంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు.మాగాణి పోలాలు మొత్తం నీటి మునగంతో రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం వరి పంటకు ఎకరానికి 40వేల పత్తి కి 70 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# అకాల వర్షాలకు అష్ట కష్టాలు

### రైతు కష్టం.. పంట నష్టం..

### వానాకాలంలో ముంచెత్తిన వర్షాలు

**మునగాల నవంబర్ 3 (ప్రజా జ్యోతి):%-**

మొంథా తుఫాన్ దాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలను ఊహించని విధంగా దెబ్బతీసింది. ఈ ఏడాది కురిసిన వర్షాలు రైతులకు భారీ నష్టాలను మిగిల్చాయి. వానాకాలంలో ముందస్తుగా కురిసిన వర్షాలకు అష్టకష్టాలు పడి పంటలు వేస్తే చేతికందకుండా వరదలు నిండా ముంచేశాయి. పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతన్న అతలాకుతల మయ్యాడు. ఈసారి సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షాలు కురవడంతో వరి, పత్తి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం



పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేసినా.. ఇంతవరకు వారికి ఎలాంటి నష్ట పరిహారం అందలేదు. తుఫాను ప్రభావంతో రైతులకు ఈ ఏడాది చేదు జ్ఞాపకాలను మిగిల్చింది.

### ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

మునగాల మండలం బరకతి గూడెం గ్రామానికి చెందిన గంధం పాపారావు అనే రైతు ఆరు ఎకరాల భూమి వరి సాగు చేస్తున్నాడు.తుఫాను ప్రభావంతో వరి పైరు కింద పడిపోయి నీట మునగడంతో ఏమీ చేయలేని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నానని, వెంటనే ప్రభుత్వం తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### ఆడపిల్లకు శాపం బాల్య వివాహాలు

### వద్దు వద్దు- బాల్య వివాహాలు వద్దు

### ఆడపిల్లను రక్షించండి... ఆడపిల్లలకు చదువు చెప్పండి

### చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారి సక్కుబాయి

**నాంపల్లి,నవంబర్, 03 (ప్రజా జ్యోతి):**

బాల్య వివాహాలను నిరోధించే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అధికారి సక్కుబాయి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, జరిగే నష్టాలను తెలిపారు. శారీరక ఎదుగుదల ఉండక పుట్టే బిడ్డలు లోప పోషణతో పుట్టడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలతో




ఆరోగ్య ప్రమాదాలను కలిగి ఉంటారు.బాల్య వివాహాలు చేయడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వద్దు వద్దు- బాల్య వివాహాలు వద్దు.. ఆడపిల్లకు శాపం బాల్య వివాహాలు అన్నారు. అమ్మాయిలు తప్పిపోయి అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు. బాల బాలికలు పట్టుదలతో క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఆడపిల్లను రక్షించండి.. ఆడపిల్లలకు చదువు చెప్పండి. 18 ఏళ్ళు నిండిన తర్వాతనే వివాహం చేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి, వసంత, ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఇందిర, తెరిసా మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## గౌరవ అధ్యక్షుడిగా బెల్లి యాదయ్య, గౌరవ సలహాదారుడుగా తాడూరి చంద్రం, అధ్యక్షుడిగా షేక్ గౌస్ పాషా ఎన్నిక

**చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశం తాడూరి చంద్రం అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కంభంపాటి నరసింహ, ఆరూరి సత్తయ్య లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్యాల మండల వ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అండ్ వర్కర్స్ కు





సంబంధించిన సమస్యలపై ఆరా సమస్యల పరిష్కారం కోసం ఎలా నిర్ణయం తీసుకోవాలో చర్చలు జరిపారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా బెల్లి యాదయ్య, గౌరవ సలహాదారుడిగా తాడూరి చంద్రం, అధ్యక్షుడిగా షేక్ గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శిగా కడారి వెంకన్న, సహాయ కార్యదర్శిగా రాధారపు సైదులు, ఉపాధ్యక్షుడిగా గోకుల సతీష్ రెడ్డి, కోశాధికారిగా మహమ్మద్ అలీ, కార్యవర్గ సభ్యులుగా ఉయ్యాల యాదగిరి, విప్పత్తి ఏడుకొండలు, షేక్ బాషా లు సంఘం సభ్యులు ఆమోదించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ చిట్యాల ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ కు మంచి పేరు తెచ్చి, వర్కర్స్ సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. యూనియన్ ద్వారా అందరం కట్టుబడి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశపాక యాదగిరి, బరల స్వామి, లక్ష్మీనారాయణ, నీలకంఠం లింగస్వామి, ఉయ్యాల శివ, రాహులు, శేఖర్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి నూతన ఎమ్మార్వోగా విజయలక్ష్మి

చింతపల్లి నవంబర్ 03(ప్రజాజ్యోతి)చింతపల్లి మండల నూతన ఎమ్మార్వోగా పండల విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిహెచ్ఎంసిలో ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తు బదిలీపై వచ్చి చింతపల్లి ఎమ్మార్వోగా బాధ్యతలు చేప్పటారు. ఈ సందర్భంగా ఉప తహశీల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సునీత,కార్యాలయం ఉద్యోగులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల వాసులకు మెరుగైన సేవలు అందేలా తనవంతు సహకారం అందిస్తానని విజయలక్ష్మి తెలిపారు.



# మంత్రి ఉత్తమ దంపతులపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

## మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

**మునగాల అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):%-**

%మసక బారిన తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. ఈరోజు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగి స్వప్నం ఉద్యోగం సంపాదించడమేనని,అన్ని అర్హతలు ఉండి కూడా హైదరాబాదు నగరంలో ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ లేదు ఇటువంటి పరిస్థితుల్లో పట్టణాలు,గ్రామీణ ప్రాంత యువత ముంగిటికే హైదరాబాదులోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగమేళాలు నిర్వహిస్తూ దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో డీట్,సింగరేణి కాలరీస్ లిమిటెడ్ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబు మేళ కార్యక్రమానికి సుమారు 25 వేల మంది యువత పాల్గొన్నారు.వీరిలో అర్హతలు ఉన్నవారికి అప్పటికప్పుడే అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చి నిరుద్యోగ యువతకు మార్గదర్శకుడు అయినాడు.అటువంటి ఉత్తమ్ దంపతులను విమర్శించే హక్కు మీకు లేదని అభివృద్ధి విషయంలో



కోదాడ నియోజక వర్గంలో ఏ మారుమూల గ్రామానీ వెళ్ళిన ఉత్తమ్ దంపతులు చేసిన అభివృద్ధి కనబడుతుందని అన్నారు.కృష్ణాజిల్లాలో 811 టిఎంసిల్లో మెజారిటీ వాటాసాధించడం కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించాలని అన్నారు.ఉత్తమ్ పద్మావతిల మానస పుత్రిక సన్న బియ్యం పథకం అని ఇది తెలంగాణ ప్రభుత్వంలో పెద్ద గేమ్ చేంజర్ గా మారిందని ఈ విషయం మాజీ ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని అన్నారు మారుతున్న పరిస్థితుల కనుగుణంగా సివిల్ సప్లై సంస్థ బిజినెస్ మోడల్ నీ తయారు చేయవలసిన అవసరాన్ని మంత్రి అభిప్రాయపడ్డారని ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మండల అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు గన్న నరసింహారావు తాడువాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావ్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదర్ రావు కలకోవా గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్ కాసర్ల వెంకట్ జిల్లెపల్లి శ్రీనివాస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని అప్పుడే తేమ ఎక్కువగా లేకుండా ఉంటుంది

## తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ నవంబర్ 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని అప్పుడే తేమ ఎక్కువగా లేకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు, మర్రిగూడ లలో సిసిఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. రైతులు ఉదయం పూట కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని, ముఖ్యంగా చలికాలం ఉదయం సమయంలో మంచు వల్ల తేమ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీసినట్లైతే తేమ





తక్కువగా ఉంటుందని తెలిపారు. మిల్లులలో సరైన స్థలం ఉన్నట్లయితే ఒకటి లేదా రెండు రోజులు పత్తిని మిల్లులో ఉంచుకునేందుకు అవకాశం కల్పించాలని ఆమె మిల్లు యాజమాన్యానికి సూచించారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, సిసిఐ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దళిత వాడలో వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన ఎమార్పిఎస్ స్టేట్ సెక్రెటరీ చిలక దేవ బిక్షం



మఠంపల్లి నవంబర్ 3 (ప్రజాజ్యోతి)

మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు క్రింద మంజూరు అయిన 50 లక్షలు సిసి రోడ్లులను ఎస్సీ కాలనీలో కాకుండా వేరే కమ్యూనిటీ బజారులో పోసిన దానిపై మరియు అధికారులపై చర్యతీసుకోవాలి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెదవిడు గ్రామవాసి చిలక దేవ బిక్షం సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన పత్రిక మిత్రులతో మాట్లాడుతూ పెదవిడు గ్రామంలో మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ కాలనీలో కాకుండా పెద్ద మసీదు నుండి వల్లపదాసు నారాయణ గౌడ్ ఇంటి వరకు పోయటం జరిగిందని,మేజర్ గ్రామపంచాయతీ అయినా మా గ్రామంలో ఎస్సీలు మైన మేము మాదిగలు,మాలాలు ఎక్కువ జనాభా ఉన్నాము. అలాంటిది మా దళితుల బజార్లు పోయకుండా వాటిని వేరే కమ్యూనిటీ బజార్లో వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాజంలో దళితులపై ఇంకా వివక్షత పోలేదని రాజ్యాంగం మా దళితుల కోసం రోడ్డు డ్రైనేజీలు మంజూరు చేసినప్పటికీ ఈ సమాజంలో ఇంకా కొంత మంది మాపై ఎదుగుదలకు చూసి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇట్టి విషయంపై త్వరలో ఎస్టీ ఎస్సీ కమిషనర్ కు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు, హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయునట్లు తెలిపారు.

# కుటుంబ కలహాలతో నవ వరుడు అదృశ్యం

మిర్యాలగూడ, నవంబర్ 03,( ప్రజాజ్యోతి ): కుటుంబ కలహాలతో నవ వరుడు అదృశ్యం అయిన విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని రాంనగర్ కాలనికి చెందిన వనం విజయ్ కుమార్(30) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తల్లి దండ్రులతో నివాసం ఉంటున్నాడు. ఇరువై రోజుల క్రితమే సంతోష్ లక్ష్మి అనే యువతితో విజయ్ వివాహం జరిగింది. కాగా ఈ నెల 2వ తేదీన తన తల్లితో గొడవపడిన విజయ్ ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు.బందు మిత్రులను విచారించినా ఆచూకీ లేక పోవడంతో భార్య సంతోష్ లక్ష్మి పోలీసులకుఫిర్యాదు చేసింది. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వనం విజయ్ సుమారు 5 అడుగుల ఎత్తు ఉండి, ఇంటి నుండి వెళ్లినప్పుడు మెరూన్ రంగు



షర్ట్ నలుపు రంగు పాయింట్ వేసుకొని ఉన్నాడని అన్నారు. ఆచూకీ తెలిసినవారు మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ 8712670149, ఎస్సై 9441187374 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 03(ప్రజాజ్యోతి)

:ప్రజావాణి దరఖాస్తులు చాలా శాఖలలో పెండింగ్ లో ఉన్నాయని,ఆయా శాఖల యొక్క జాబితాను ప్రజావాణి గ్రూపులో చేర్చడం జరుగుతుందని, అక్టోబర్ నెలలో అధికారులు



క్షేత్రస్థాయిలో పర్యటనలు తక్కువగా ఉన్నాయని, అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటన జరిపిన వివరాల రిపోర్టు సమర్పించాలని అన్నారు.హుజూర్ నగర్ లో అక్టోబర్ 25న జరిగిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన జిల్లా అధికారులను



అభినందించారు.జిల్లా అధికారుల కృషి ఫలితంగానే జాబ్ మేళా విజయవంతం అయినట్లు తెలిపారు.మెగా జాబ్ మేళా విజయవంతంలో డిఆర్డిఏ, ఇండస్ట్రీస్, హుజూర్ నగర్, కోదాడ ఆర్డీఓలు, హుజుర్ నగర్ మున్సిపాలిటీ, ఫైర్ శాఖ, జిల్లా ఆడిట్, మత్స్యశాఖ, ఫారెస్ట్, డిటిడిఓ, ఎంప్లాయిమెంట్ శాఖలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.డిఆర్డిఏ పిడి వివి అప్పారావుకు, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ కు, షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 19 దరఖాస్తులు,ఎంపిడిఓలకు 4, డిపిఓకు 2, మిగిలిన 42 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 67 ధరఖాస్తులు వచ్చాయని అన్నారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఈఓ అశోక్, సంక్షేమ అధికారులు నరసింహారావు, శంకర్, శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డి.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి గుంటలో బాలుడు మృతి పై ఆగ్రహించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అంగన్వాడిలో ఉండాల్సిన బాలుడు నీటి గుంటకు ఎలా వెళ్లాడు

### బాధ్యులైన అంగన్వాడి సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం

నల్లగొండ నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : అంగన్వాడీలో ఉండాల్సిన బాలుడు నీటి గుంటలో పడి చనిపోవడం పట్ల నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామంలో సోమవారం నాలుగు సంవత్సరాల నాలుగు నెలల వయసున్న కుంచె ఆయాన్ నీటి గుంటలో పడి చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారిని పరామర్శించారు. అంగన్వాడి పాఠశాల నడుస్తున్న సమయంలో పాఠశాలలో ఉండాల్సిన బాలుడు నీటి గుంటలోకి ఎలా వెళ్లాడని ఆగ్రహించారు. నీటి గుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో లేకున్నా దానికి బాధ్యులైన అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గణ్య నాయక్ తండాలో ఘోర ప్రమాదం

కొండమల్లేపల్లి, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):

మండలంలోని గన్యనాయక్ తండా సమీపంలోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హీరా తండ్రి ధన్కోటి తన మేకలను కాస్తుండగా పాడైన విద్యుత్ తీగలు నేలపై పడటంతో ప్రమాదం సంభవించింది.ఈ ఘటనలో పక్కనే ఉన్న మూడు మేకపోతులు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. అయితే హీరా తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడు.గ్రామస్థులు మాట్లాడుతూ పాడైన విద్యుత్ తీగలను సమయానికి సరిచేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని పాడైన తీగలను మారుస్తూ, రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

### కీలక అంశాలు రాబట్టిన అధికారులు

### సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుడగుడు

**న్యూఢిల్లీ,**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

### సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్

### పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు

**వాషింగ్టన్,**

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి.

# మేళ్లచెరువు కట్ట కు గండి

### నీట మునిగిన పత్తి వరి పంటలు

### మట్టి పోసి మరమ్మతులు చేసిన అధికారులు

### ఐదేళ్ల తర్వాత నిండిన మేళ్లచెరువు

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుట్టల మధ్యలో ఉన్న మేళ్లచెరువు ఐదేళ్ల తర్వాత మళ్లీ




నీటితో కలకలాడుతున్నది. 2020 అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి అలుగు పోసింది. మళ్లీ 5 ఏళ్ల తర్వాత అక్టోబర్ నెలలోనే మేళ్లచెరువు నిండి అలుగు పోయడానికి సిద్ధంగా ఉంది. అదే సమయంలో కట్టకు ఒకవైపు గండిపడడంతో



వర్షపు నీరు వెళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ గండి ద్వారా నీరు వెళితే చెరువు కట్టకే కాకుండా పంటలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడేది. ఈ విషయాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య వీడియోలు, ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో పెట్టి అధికారులకు చేరవేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఏఈ జానయ్య, రెవెన్యూ అధికారులు జుబేర్, వెంకన్న లకు సమాచారమిచ్చి వారిని వెంట తీసుకెళ్లి రైతులతో కలిసి పరిశీలించారు. అధికారులు వెంటనే జెసిబి యంత్రాన్ని పిలిపించి గండిపడిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చి మరమ్మత్తు చేయించారు.

ఐదు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే ప్రస్తుతం పడిన గండికి కొంత దూరంలో కట్టకు గండి ఏర్పడింది. అప్పట్లో కట్టకు ప్రమాదం ఏర్పడడంతో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ జెసిబి యంత్రంతో కట్టను మరమ్మత్తు చేయించారు. విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నేతలు చెరువు కట్ట వద్దకు వెళ్లి మరమ్మత్తు పనులను పరిశీలించారు.



### మునిగిన వరి, పత్తి పంటలు



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఐదు సంవత్సరాల తర్వాత మేళ్లచెరువు నిండింది. అలుగు పోయడానికి సిద్ధంగా ఉన్నది. చెరువు నిండడంతో నీటిలో వరి, పత్తి పంటలు మునిగిపోయాయి. దీంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. ఇలా నీరు చేరిన అన్ని చెరువులలోనూ పంటలు నీటిలో మునిగిపోయాయి. చెరువులలోనే కాకుండా వర్షాలకు ఇప్పటికే పత్తి వరి పంటలు తీవ్రంగా నష్టపోయి అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన వరి, పత్తి పంటలు మొలకెత్తుతున్నాయి. వరి పంటను కోయడానికి వీలు లేకుండా అడ్డంగా పడిపోయాయి. పత్తి పంటలు చేనుపైనే మొలకెత్తి రైతులు నష్టపోయారు. వర్షాలలో పత్తిని తీయటానికి కూలీల కొరత సైతం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాక రైతులు నష్టాల పాలయ్యారు.

